## పేదల సంక్షేమమే టి.డి.పి లక్ష్యం: మంత్రి,ఎమ్మెల్యే

క్రిష్ణగిరి, జూలై 25, ప్రభాతవార్త

పేదల ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టి లక్ష్యమని కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్, పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని బోయ బొంతిరాళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.డి.పి పార్టి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అ ర్హత కలిగిన ప్రతి పేదవారికి అందించిన ఘనత తమ పార్టికి దక్కుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి పథకాలు అందుచున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం, రేషన్ బియ్యం, ఉచిత గ్యాసు సిలండర్‌లు, యువత స్కిల్ డెవలప్‌మెంట్, రైతులకు మద్దతు ధరలు, గ్రామణ అభివృద్ది వంటి పథకాలను అందించామన్నారు. ముఖ్య మంత్రి అమరావతి నిర్మాణం పూర్తిచేసి అందరికి ఉపాది అవకాశాలు కల్పిస్తామన్నారు. పా రిశ్రామికంగా ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని ఇండస్ట్రీస్ తీసుకొని వస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నబిసాహెబ్, టి.డి.,పి అద్యక్షుడు మద్రి శ్రీ రాములు, కార్యదర్శి గురుస్వామి, తెలుగుయువత అధ్యక్షులు రఫీసాహెబ్, కోయిలకొండ సో సైటీ ఛైర్మన్ చిట్యాల నక్కనాగరాజు శేఖర్‌గౌడు, టి.డి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



## బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు త్వరలో శాశ్వత పరిష్కారం

: ఆదోని శాసనసభ్యులు డా.పీవీ పార్థసారథి వాల్మీకి.

ఆదోని రూరల్ జూలై 25 ప్రభాతవార్త :

ఆదోని పట్టణానికి ఎన్నో సంవత్సరాల నుంచి తాగునీటిని అందిస్తున్న బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మరమ్మత్తులు కోసం తాత్కాలికంగా 6 కోట్ల రూపాయలు మరియు శాశ్వత మరమ్మత్తులు చేయించేందుకు 60 కోట్లు రూపాయలు అవసర మవుతాయని దానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో సమస్యలను విన్నవించి పరిష్కారం చేయించుకునేందుకు మాట్లాడుతానని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. ఈరోజు బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర్లోని ఎల్ ఎల్ సి కాలువలో కొత్త నీటిని విడుదల చేసిన సందర్భంగా జల హారతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆదోని ప్రజలకు తాగునీటి సమస్య దశాబ్దాల కాలం నుంచి ఉందని అందుకు వారానికి రెండుసార్లు మంచినీళ్లు వస్తున్నాయని ఇప్పుడు మంచి వర్షాలు పడడంతో ఎల్ఐసి కాలువకు నీళ్లు రావడంతో వాటిని ఎస్ఎస్ ట్యాంకు మరియు ఆదోని రామ్ జల చెరువుకు మళ్లింపు చేసి పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా రెండు రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. అలాగే ఎస్ ఎస్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మత్తులు చేయించేందుకు ఆరు కోట్ల రూపాయలు ఖర్చవుతాయని ఈ విషయాన్ని కర్నూలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో టెండర్లు పిలిపించి పనులు చేయిస్తామని అన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్, కమీషనర్ కృష్ణ , యమ్ ఈ సత్యనా రాయణ, డి ఈ ఎల్ యు చలపతి, గోపినాథ, రామూర్తి, కౌన్సిలర్స్ సురేష్, చిన్న ఇతర అధికారులు పాల్గొన్నారు



# డ్రోన్ మిస్సైల్ టెస్ట్..సక్సెస్..!

- కర్నూలు జిల్లాలో నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ నుంచి ప్రయోగం
- యూ ఎల్ పి జి ఎం వీ3 పరీక్షగా ప్రకటన
- భారత రక్షణ వ్యవస్థకు అదనపు బలం అభినందించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్, సీఎం చంద్రబాబు



**భారతదేశం తన సైనిక శక్తిని మరోసారి చాటింది. డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. కర్నూలులోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో శుక్రవారం ఈ ప్రయోగం జరిగింది. పరీక్ష విజయవంతం అయింది. ఈ డ్రోన్ మెసేజ్లు రక్షణ వ్యవస్థకు అదనపు బలంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డీఆర్‌డీఓ అధికారులను అభినందించారు. ఇది భారత క్షిపణి సామర్థ్యానికి గొప్ప ప్రోత్సాహకం అన్నారు. ఈ క్షిపణి వ్యవస్థలు వైమానిక దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటాయని నిపుణులు చెబుతున్నారు.**

**కర్నూలు, జూలై 25, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రంలో డ్రోన్ ద్వారా మిస్సైల్ ను ప్రయోగిస్తే పరీక్షను నిర్వహించారు. ఈ ప్రయోగం విజయ వంతం అయింది. డ్రోన్ నుంచి ప్రిసెషన్‌గైడెడ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి ఆర్ డి ఓ) కర్నూలులో యు ఏ వి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి యు ఎల్ బి జి ఎం వి3 పరీక్షలను నిర్వహించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో నిర్వహించిన ఈ ప్రయోగంలో డీఆర్ డీఓతో పాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయో గించారు. తాజా ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయ దానికి ఉపయోగిస్తారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభినందనలు తాజా మిస్సైల్ ప్రయోగం సక్సెస్ కావడంతో డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ఖీఎక్స్‌ఖి వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయ వంతంగా పరీక్షించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయో గానికి సంబంధించిన ఫొటోను ఆయన ఖీఎక్స్‌ఖి వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సంక్లిష్టమైన సాంకేతి కతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అభినందనలు కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదప డటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ నుంచి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యు ఎల్ పి జి ఎం 3) పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. డ్రోన్ మిస్సైల్ పరీక్ష విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు.

## గడియారం ఆసుపత్రి తనిఖీ

: ఆసుపత్రి సూపరింటెండెంట్



**కర్నూల్ హాస్పిటల్ జూలై 25 ప్రభాతవార్త :** కర్నూల్ పాతబస్తీలోని మున్సిపల్ కమిషనర్ పరిధిలో ఉన్న గడియారం ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రికి సంబంధించిన డెవలప్మెంట్ మరియు మాన్‌పవర్, వైద్య సిబ్బంది, వైద్య సేవల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన డెవలప్మెంట్ మరియు పేషెంట్లకు వైద్య సేవలు అందించడానికి నావం తుగా పూర్తి సహాయ సహకారాలు అంది స్తామని అన్నారు. కార్యక్రమంలో ఐ/ సి సి ఎస్ ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, అసిస్టెంట్ ప్రొఫె సర్, డా. కిరణ్ కుమార్, గడియారం ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, డా. అమర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వం లోనే సుపరిపాలన



**నందికొట్కురు, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే సుపరిపాలన అని నియోజక వర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏబియం పాలెం 1,22వ వార్డులలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజి, రోడ్లు కావాలని స్తానికులు కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పంధిస్తూ సంభంధిత అధికారులకు సమస్యను వివరిస్తూ వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సి.ఎం. ఆశయమని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు అవుతుందని, ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్, పించన్ల పెంపు, అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, 22వ వార్డు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ముర్తుజావలి, టిడిపి నాయకులు న్యాయవాది ముర్తుజావలి, కళాకర్, సురేంద్రబాబు, మహిళా నాయకురాలు స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుత..సంచారం..!

- ఎన్నెకండ్లలో దున్నపోతుపై దాడిచేసి చంపివేసిన చిరుత
- గంజహళ్లి పొలాలలో చిరుత సంచారం





**గోనెగండ్ల, జూలై, 24, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని ఎన్నెకండ్ల, గంజహళ్లి, బెల్లందొడ్డి గ్రామా శివార్లలో గత మూడు రోజులుగా చిరుత సంచారం చేస్తుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, పశువుల కాపరులు తీవ్రభ యాందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన బోయ నాగేంద్ర తన పంట పొలంలోని గుడిసె దగ్గర దున్నపోతును కట్టి వేసి ఉంచాడు. బుధవారం ఉదయం వెళ్లి చూడగా దున్నపోతు లేక పోవడంతో ఆ ప్రాతంలోని కొండ ప్రాంతాలను, నాగేంద్ర, పశువుల కాపరులు వెతకగా గుండ్ల మద్యం లో చిరుత దాడిలో చచ్చి పడి ఉన్న దున్నపోతు కళేభరాన్ని చేశారు. మేత్తటి మాంసంను తిని మృతి దేహంను అక్కడే వదిలి వెళ్లింది. ఆ ప్రాంతంలో చిరుత జాడ (అడుగులు)లు కనిపించాయి. అలాగే మరుసటి గురువారం తెల్లవారు జామున కూడా చిరుత దున్నపోతు చచ్చి పడి ఉన్న ప్రాంతానికి వచ్చినట్లు చిరుత జాడలను పరిశీలించి పశువుల కపరులు తెలుపుతున్నారు. ఆ ప్రాంత పరిసరాలకు వేళ్లేందుకు పశువుల కాపరులు, పంటపొలాల రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరుత ఎన్నెకండ్ల, గంజహళ్లి, బెల్లందొడ్డి గ్రామాల పంట పొలాలో తిరుగుతున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. గురువారం సాయంత్రం గంజహళ్లి గ్రామ శివార్లులో చిరుత కనిపించ డంతో గ్రామస్థులు గుంపులు గా కేకలు వేస్తు కట్టేలతో వెళ్లడంతో చిరుత చెట్ల పొదలలోకి వెళ్లినట్లు గంజహళ్లి గ్రామస్థులు గ్రామ సర్పంచ్ రాముడు, గ్రామప్రజలు తెలుపుతున్నారు. రాత్రి పూట పొద్దు పోయక పొలాల దగ్గర ఉండేందుకు రైతులు భయపడు తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చిరుతను బందించి అటవీ ప్రాంతంలో వదలాలని గ్రామస్థులు సంబందిత అధికారు లను కోరుతున్నారు.

# హంద్రినీవాతో సీమ.. సస్యశ్యామలం

క్రిష్ణగిరి, జూలై 25, ప్రభాతవార్త



హంద్రినీవా నీటితో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని కార్మికశాఖమంత్రి వాసంశె ట్టి సుభాష్, పత్తికొండ ఎమ్మెల్యే కె. యిశ్యాంకుమార్, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు మండల పరిదిలోని లక్కసాగరం పంప్‌హౌస్ దగ్గర 67 చెరువులకు స్విచ్‌ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలో కరువును పారద్రోలి నీటిని అందించటం ద్వార ఈ భూమిలో సి రులు పండించవచ్చునన్నారు. పొట్టకూటి కోసం గుంటూరు, హైదరాబాదు తదితర ప్రాంతా లకు వలసలు వెళ్లకుండా ఉన్న ఊళ్లలోనేఉపాది దొరుకు తుందన్నారు. రైతు ఉత్పత్తులు పె రిగి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. దీని వలన ప్రభుత్వంనకు ఆదాయం సమకూరడంతో పాటు ప్రజలు ఆహారం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు కృషి వలన ఈ సంవత్సరం అనుకున్నదాని కంటే ముందుగానే నీటిని విడుదల చేయడం జరిగింది. చెరువులకు నీటిని నింపితే రానున్న సీజన్‌లో వరిపంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. రైతులకు నీటిని ఉపయోగించి మంచి పంటలను పండించాలన్నారు. డోన్ తుగ్గలి, క్రిష్ణగిరి మండలాల్లో ఉన్న చెరువులకు నీటిని మళ్లించడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో మరింత నీటిని ఉపయోగించడానికి ఆలోచన చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చేయడమే మా లక్ష్యమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలంకొండ నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షులు మద్రిశ్రీరాములు, కార్యదర్శి గురుస్వామి, తెలుగుయువత అధ్యక్షులు రఫిసాహెబ్, మండల ఉపాద్యాక్షులు దామోదర్‌నాయుడు, చిట్యాల శ్రీధర్‌గౌడు, ఆలంకొండ లక్ష్మినారయణ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయం.. ప్రాథమిక పాఠశాల..!

: ప్రభుత్వ హాయాంలో మారిన మోడల్ ప్రేమరీ స్కూల్ రూపురేఖలు మారేనా !





**పగిడ్యాల, జూలై 24, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు కులాల విద్యాభివృద్ధిలో బాగంగా వారి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలోని ఎస్సీ కాలనీలో మండల ప్రాథమిక పాఠశాల ( స్పెషల్), అదేవిధంగా మండల కేంద్రమైన పగిడ్యాల ఎస్సీ కాలనీలో మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ను ఏర్పాటు చేశారు. అయితే ముఖ్యంగా మండల కేంద్రమైన పగిడ్యాల ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (స్పెషల్ ) 1986లో ఏర్పాటు చేయడం జరిగింది. 1వతరగతి నుండి 5వతరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. స్పెషల్ పాఠశాలగా పిలువబడుతున్నాము, అయితే ఇక్కడ ప్రత్యేకమైన వసతులు మాత్రం కొరవడ్డాయి. ఈ పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థము నిర్మించిన బాతు రూములు, లెట్రీన్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలనీలో మద్యలో పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల ఏదైనా అరె ్జంటుగా వస్తే విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు నానాయాతన పడవలసిన దుస్థితి నెలకొంది. మన బడి - నాడు నేడు కార్యక్రమంలో బాగంగా బాతు రూములు, లెట్రీన్లు నిర్మాణంలో భాగంగా పిల్లర్సు వేసిపనులకు శ్రీకారం చుట్టారు. అయితే పూర్తికాకుండానే అర్థాంతరంగా నిలిచిపోయాయి. అదేవిధంగా పాఠశాలకు చుట్టూ ప్రహరిగోడను నిర్మించారు. అయితే ముఖద్వారమునకు గేటు లేనందున పాఠశాల ఆరుబయట దర్శనమిస్తుంది. పాఠశాల వేళల అనంతరం పాఠశాల ఆవరణంలోకి పశువులు, మనుషులు వచేందకు ఏలాంటి అడ్డుఅదుపులేకుండా పోవడంతో అసాంఘిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మద్యంప్రియు లకు అడ్డగా మారింది. మనబడి - నాడు నేడు కార్యక్రమంలో బాగంగా లెట్రీన్లు, బాతురూముల నిర్మాణం కోసం ఇసుక, ఇటుకలు పాఠశాల ఆవరణంలో ఉన్నందున పాఠశాల ఆవరణ విశాలంగా లేనందున విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రా ష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో విద్యాశాఖా మాత్యులు నారా లోకేష్ విద్యావవ్యవస్థలో సమూలంగా మార్పుతీసుకుని రావడానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో మోడల్ ప్రేమరి స్కూల్‌గా మారుస్తూ ఒక్కొక్కతరగతికి ఒక ఉపాధ్యాయుడు ప్రకారం 1నుండి 5వతరగతి వరకు ఐదుమంది ఉపాధ్యయులను నియమించి విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్య కార్పోరేట్ స్కూల్స్ లకు దీటుగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టడం జరిగింది. అదేవిధంగా బన బడి - నాడు నేడు కింద చేపట్టిన పనులు ఆర్థాంతరంగా ఆగిపోయిన వాటిని మన బడి - మన భవిషత్తు కింద పాఠశాలలలో మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తామనీ కూటమి ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మోడల్ ప్రేమరిస్కూల్ రూపురేఖలు మార్చి ఎస్సీ కాలనీలోని విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్యను అందించవలసిన అవసరం ఎంతైనావుందనీ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## బ్రిడ్జిని ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం

- తెర్నెకల్ -ఎమ్మిగనూరు వైపుకు వెళ్లే తప్పని రహదారి కష్టాలు



**దేవనకొండ, జూలై25, ప్రభాతవార్త;** మండలంలో తెర్నెకల్-ఎమ్మిగనూరు వైపుకు వెళ్లే మార్గంలో బ్రిడ్జి కూలి సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని పుల్లాపురం గ్రామ సమీపంలో బ్రిడ్జి కూలి యేళ్లు గడిచింది. దేవనకొండ-తెర్నెకల్ ఎమ్మిగనూరు వైపు వెళ్లే వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. చాలా సందర్భాల్లో వర్షాలు ఎక్కువగా కురిస్తే ఈ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ మార్గంలో బ్రిడ్జిని ఏర్పాటు చేసి రహదారి కష్టాలు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్‌ల వేతనం ఆవిరి.. జీతం కిరికిరి..!

- గౌరవ వేతనం కోసం సర్పంచ్‌ల నిరీక్షణ..

**కోసిగి, జూలై 25, ప్రభాతవార్త**





కడుపు చించుకుంటే కాళ్లమీద పడినట్లుగా ప్రస్తుతం సర్పంచ్‌ల పరిస్థితి నెలకుంది.. గత పది నెలలుగా గౌరవవేతనం అందక గ్రామాలో ్లని ప్రథమ పౌరులైన సర్పంచ్‌లు అల్లాడిపోతున్నారు.. కూటమి ప్రభుత్వంలో తగిన గౌరవం దక్కుతుందన్న ఆశలతో ఉన్న సర్పంచ్‌లు వేతనం అందలేదని అది ఆవిరి అవుతుందని వాపోతున్నారు.. తమ పంచాయతిలో పనిచేసే కార్మికులకు జీతాలు ఇవ ్వక పోతే వారితో ఏదోలా కాలం నెట్టుకొస్తున ్నట్లు తెలుపుతున్నారు..అదే తమకు వేతనం రాకపోతే ఎవరికి చెప్పుకోవాలని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు.. గత ఏడాది ఏప్రిల్ నఉంచి గౌరవ వేతనం బకాయిలు ఉన్నట్లు తెలుపుతున్నారు.. కోసిగి మండలంలో సుమారు 24 మంది సర్పంచ్‌లు ఉన్నారు.. వారికి నెలకు ప్రభుత్వం గౌరవ వేతనం కిత రూ.3 వేలు చెల్లుస్తుంది.. గత ప్రభుత్వం ఈ మొత్తం చెల్లించేందుకు సర్పంచ్‌లను ముప్పుతిప్పలు పెట్టిందని, దీని కోసం గతంలో సర్పంచ్‌లు పలుసార్లు రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు.. ఎని ్నకల సమయంలో సర్పంచ్‌లు దూరం అవుతారన్న ఆలోచనలతో అప్పటి వరకు ఉన్న బకాయిలను గత ఏడాది మార్చి నెలలో వైసిపి ప్రభుత్వం చెల్లించింది.. ఆ తర్వాత ఎని ్నకలు రావడంతో వేతనాలు చెల్లింపులు నిలిచిపోయాయి.. కాగా కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పరిపాలన సంబందింత వ్యవహారాల్లో సర్పంచ్‌లను కీలకమైన వారిగా ప్రకటించింది.. దీంతోగౌరవ వేతనం చెల్లింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.. అయినా చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని పలువురు సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు.. చాలా మంది రోజువారీ ఖర్చులకు ఆ గౌరవ వేతనమేఆధారమని చెబుతున్నారు.. కావున ప్రభుత్వం స్పందించి గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలన్నారు..ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కారించి సర్పంచ్‌ల గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని ఆయా సర్పంచ్‌లు కోరుతున్నారు..

# ప్రజలు మెచ్చిన ప్రభుత్వమే కూటమి ప్రభుత్వం..

- కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- టీడీపీ సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు

**కౌతాళంరూరల్, జూలై25, ప్రభాతవార్త ;**

ప్రజలు మెచ్చిన ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని హాల్వి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేదాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చిన్నసిద్ధయ్య, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు అడివప్ప, పట్టాబి, రామలింగ, చంద్రన్న, భూషణ్‌గౌడ్, రామన్నగౌడ్, లక్కే గోవిందు, గోపాల్, మహాదేవ, ఈరన్న, పక్కిరయ్య, చూడి సురేష్, రమేష్, రేనప్ప, కాత్రికి ఈరన్న, గ్రామ నాయకులు కురువ నాగేష్, వడ్డే చిన్నప్ప, చాకలి హనుమంతు, వెంకటేష్, పక్కిరప్ప, వేనప్ప, ఈడిగ హనుమంతు, గుండా సింగ్, భీమన్న, సోము, వీరేష్, మహేంద్రగౌడ్, గద్వాల ప్రకాష్, ఖాదర్‌బాషా, సాగర్, కేశవ్, సురేష్‌స్వామి, రాజశేఖర్, చిన్న, రాజు, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కరాటేలో పతకాలు సాధించిన మోడల్‌స్కూల్ విద్యార్థి

**బనగానపల్లె, జూలై 25, ప్రభాతవార్తః**



జూలై 20న కడపలో ఘనంగా నిర్వహించిన దక్షిణభారత కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక బనగానపల్లె మోడల్ స్కూల్ విద్యార్థి ఆర్ బాలాజీ కటా కేటగిరిలో రజిత పతకం మరియు కుమ్మితే 48 కేజి విభాగంలో స్వర్ణ పతకం సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామలక్ష్మి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థిని ఈవిజయానికి మద్దతుగా నిలిచిన పిఈటి సి రాజన్‌ను అభినందించారు. ఈవిజయానికి కారకులైన ఎన్‌ఫోర్స్ అర్ట్ ్స అకాడమి కోచ్ సన్స్ డి కళ్యాణ్ మరియు సూర్య వంశీయులకు ప్రిన్సిపాల్ రామలక్ష్మి ్మ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

**రుద్రవరం, జూలై 25, ప్రభాతవార్త ః**



యూరియా కోసం కొంతసేపు పడిగాపులు అపై ఎదురుచూపు అనంతరం బారుల తీరిన రైతుల కష్టాలు ఒకటి కాదు రెండు కాదు ఈ దుస్థితి మండల కే ంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో వ్యవసాయ రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కేవలం 260 బస్తాలు మాత్రమే వచ్చింది. సమాచారం తెలుసుకున్న వందలాది మంది రైతులు వారి అధార్‌కార్డులతో సచివాలయం వద్దకు వచ్చి వారి పేర్లను నమోదుచేసుకున్నారు. యూరియా సరఫరా తక్కువ రావడం, రైతులు ఎక్కువ కావడంతో ఎలా పంపిణి చేయాలో అధికారులకు దిక్కుతోచక కొంతసేపు అయోమయం ఏర్పడాల్సి వచ్చింది. ఏమి తెలియక రేపు యూరియాను పంపిణి చేస్తామని చెప్పడంతోకొంత మంది రైతులు నిరాశతో వెను తిరిగారు. మరి కొంతసెపటికి అక్కడే ఉన్న పడిగాపులు కాస్తున్న కొంతమంది రైతులకు మాత్రమే అధికారులు ఒక్కొక్కరికి రెండు బస్తాల యూరియాను పంపిణి చేశారు.

## ప్రభుత్వం మారినా మార్చని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్

- వైద్యాధికారి తీరు పట్ల సర్వత్రా విమర్శలు

**మద్దికెర, జూలై25, ప్రభాతవార్త;**




మండలకేంద్రమైన మద్దికెరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం మారినా స్టిక్కర్ మారని తీరు అందరినీ కలవరపెడుతోందని యడవలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శుక్రవారంనాడు వైద్యాధికారిపై అసహనం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారి యేడాది అయినా స్టిక్కర్ మార్చక పోవడంతో మాజీ సీఎంపై వైద్యాధికారికి ఎంత అభిమానమో ఇట్టే తెలిసిపోతుందన్నారు. మండలాన్ని వైద్యరంగంలో శాసించే అధికారి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో చూసి లోపలికి రండి అన్నట్లుగా మొదట్లోనే స్టిక్కర్ ప్రదర్శించింది. దీనిపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**పాములపాడు రూరల్, జూలై 25, ప్రభాతవార్త ః**



ప్రతి కుటుంబంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని లింగాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి పడుతున్నాయని ఎమ్మెల్యేకు ప్రజలు చెప్పడంతో చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ఓ పక్క రాష్ట్ర అభివృద్ధి మరోపక్క సంక్షేమం, ఇచ్చిన హామిలను నేరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని చంద్రబాబును ప్రజలు ఎప్పటికి గుర్తుపెట్టుకుంటారన్నారు.ఎంపీడిఓ చంద్రశేఖర్, సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, స్వాములు, ఆంజనేయులు, కృష్ణయ్య వివిధ గ్రామాల టిడిపి నాయకలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి

**పాములపాడు రూరల్, జూలై 25, ప్రభాతవార్త ః**



పాములపాడు గ్రామానికి చెందిన కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు, ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.4,00,347లు చెక్కును వెంకటేశ్వర్‌రెడ్డి భార్య లలితమ్మకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మీ కుటుంబానికి కొంత అసరగా ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో మందికి పంపిణి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కోట్ల నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సోషల్ మ్యాప్ ద్వారా అవగాహన

**మహానంది, జూలై 25, ప్రభాతవార్తః**



మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఐటి యూనివర్సిటి గార్వెల్ మధ్యప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు గ్రామ ప్రజలకు సోషల్ మ్యాప్ ద్వారా అవగాహన కల్పించారు. పీర్లచావిడి వద్ద ఏ సంవత్ ్సరం ఏ పంటలు వేశారు,గ్రామ ముఖ చిత్రం ముగ్గురూపంలో వేసి ప్రజలకు వివరించారు. అగ్రికల్చర్ విద్యార్థులు మాట్లాడుతూ యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం వారు అగ్రికల్చర్ కోర్సులో భాగంగా తిమ్మాపురం గ్రామం అలాట్ చేశారని వ్యవసాయ సాగుపై పరిశోధనలుచేస్తున్నారు. ముఖ్యంగా పసుపు, అరటి పంటలపై పరిశోధనలు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీలో పుంజుకుంటున్న కమలం పార్టీ

: బడుగుల వైపు నరేంద్ర మోడీ చూపు : మండల నూతన అధ్యక్షుడు గోపాల్

**చిప్పగిరి, జూలై, 25, ప్రభాతవార్త :**



ఏపీలో కమలం పార్టీ రోజురోజుకు పుంజుకుంటుందని, చిప్పగిరి మండలం బిజెపి నూతన కన్వీనర్ (అధ్యక్షుడు) ఆరుసార్ల గోపాల్ శుక్రవారం చిప్పగిరి మండలం నందు చిప్పగిరి మండల అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి ఆరుసార్ల. గోపాల్‌ను మండల లీడర్లు అందరు శాలువాతో సత్కరించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. 29వ తేదీన పీవీఎం మాధవ్ కర్నూలు జిల్లా రావడం జరుగుతుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి అధ్యక్షుడు అరసార్ల గోపాల్ మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం కోసం నేతలు ఎదురుచూస్తున్నారు అన్నారు. అలాగే ఏపీలో కూడా కమలం విస్తరించి విగ్రంభించి బడుగుల వైపు మొగ్గు చూపుతుందన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో చిప్పగిరి మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లాలని నిర్ణయించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ లీడర్ ఎం తిమ్మప్ప కే.నారాయణస్వామి, మాజీ మండలాధ్యక్షుడు బి.పరంధామయ్య , ఎన్ రంగస్వామి బి రంగనాయకులు బై సాని కృష్ణమూర్తి, సాగర్ , టైలర్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుండిపెంటలో ఇంటింటికి త్రాగునీటి కొళాయి

: 5.14 కోట్ల పనులకు భూమి పూజ, శిలాపలకం ప్రారంభం : ఏమ్మెల్యే బుడ్డా

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై25, ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం,శ్రీశైలం మండలం,సుండిపెంట గ్రామానికి ఇంటింటికి త్రాగునీటి కొళాయిని ఏర్పాటు చేసేందుకు శుక్రవారంనాడు రూ.5.14 కోట్ల వ్యయంతో పనులను ప్రారంభించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి స్థానిక అక్కమ్మ సెంటర్‌లో భూమి పూజ చేసి శిలపలకాన్ని ప్రారంభించారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సుండిపెంటలో ఏమ్మెల్యే కలియతిరిగారు.ముందుగా ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డికి కాలనీ వాసులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.శిలాపలకం అవిష్కరణ అనంతరం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి,సంక్షేమం రెండు ఒక తాటిమీద నడిపిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాలుగా ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత ్వంలో ముందుకుపోవడం జరుగుతుందని చెప్పారు.నియేజకవర్గంకు అభివృద్ధి,సంక్షేమం ఎంత చేసాము అనేది కూడా తెలియపరచడం జరిగిందని తెలిపారు.రూ.5.14 లక్షలతో జె.జె.ఎం మిషన్ క్రింద త్రాగునీటి వసతికి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.సుండిపెంట వాసులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకుగాను ప్రభుత్వంతో చర ్చలు జరిపి నిధులు మంజూరు అయ్యేలా చేయడం జరిగిందని వివరించారు.ఈ పనులు గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో నీటిని ఇంటింటికి కొళాయిల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.అదే విదంగా ప్రతి ఇంటికి నీటి కొళాయి ఇచ్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు.సుండిపెంటకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు.వీలైనంత త్వరలోనే కాలనీ వాసుల త్రాగునీటి కష్టాలు తీరునున్నాయన్నారు.తదుపరి ఇటివలి కాలంలో టిడిపిలో ఉండి గుండేపోటుతో అకస్మికంగా మరిణించిన బుదాల ప్రేమ్‌కుమార్ కుటుంబంను,మరియు సింగతల నరసింహారెడ్డి కుటుంబంను ఇరు కుటుంబాలను స్వయాన ఏమ్మెల్యే వారి ఇంటి దగ్గరకు వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించి వారికి భరోసా కలి ్పంచారు.ఈ కార్యక్రమంలో తేదేపా మండల ఇన్‌చార్జ్ వై.యుగంధర్‌రెడ్డి,మండల ఆధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ప్రదానకార్యదర్శి నాగేళ్ల సురేష్,నాయకులు ఉమామహేశ్వరరావు,గాధం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## పాస్టెట్ బిషేఫ్ ఎన్నికలో నియమనిబంధనలు పాటించని డీనరి చైర్మన్‌పై చర్యలు తీసుకోండి

: నంద్యాల జిల్లా సిఎస్ఐ ఎన్నికల అధికారి, : సెక్రటరి స్టాలిన్ విలిజియంకు ఎస్పీజి పాలెం సంఘ పెద్దలు ఫిర్యాదు

**ఆత్మకూరు, జూలై25, ప్రభాతవార్త :**

నంద్యాల సిఎస్ఐ దయాసిస్ పరిధిలో అన్ని చర్చిలలో పాస్టెట్ కమిటి ఎన్నికలను నియమించడంలో డీనరి చైర్మన్‌లు తమ సొంత స్వలాబాల కోసం ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి నియమనిబంధనలు పాటించక బిషేఫ్ పాస్టెట్ కమిటి మెంబరు ఎన్నికలో నిలిచిన అభ్యర్థులను తప్పుదోవ పట్టించి కేవలం ఒక వర్గానికి నిలచిన డీనరి చైర్మన్‌పై చర్యలు తీసుకోని న్యాయ విచారణ చేసి ఎన్నికలు రద్దు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా సిఎస్ఐ ఎన్నికల అధికారి సెక్రటరి స్టాలిన్ విలిజియంకు శుక్రవారం ఎస్పీజిపాలెం సంఘ పెద్దలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఓటింగ్ జరిగే సమయంలో ఎన్నికల అధికారుల ఆదేశాలు లేకుండా మరో చర్చి ఫాదర్‌ను వేదికపై కూర్చోపెట్టి తను ఓటరులను మభ్యపెట్టి తనకు అనుకూలంగా ఉండే వారికి సొంతమనుషులతో ఓటు వేయించుకోని పోటీలో నిలచిన అభ్యర్థులను చిన్న చూపు చూసిన డీనరి చైర్మన్‌పై న్యాయ విచారణ చేసి ప్రత్యేక కమిటి వేయాలని లిఖిత పూర్వకంగా చర్చిలో జరిగిన పోటోలతో ఆధారంగా ఎన్నికల నియమనిబంధనలు పాటించకపోవడంపై పిర్యాదు అందించడం జరిగింది. తప్పు చేసిన డీనరి చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించగా స్పందించిన ఆయన ఈ విషయం నంద్యాల జిల్లా బిషేఫ్ ఇంచార్జీ తండ్రి దృష్టికి తీసుకెళ్లి డీనరి చైర్మన్‌పై చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సంఘ పెద్దలకు, పాస్టెట్ మెంబరుకు భరోసా కల్పించారు. ఈ డీనరి చైర్మన్‌ను ఇలాగే కొనసాగిస్తే శాంతి యుతంగా ఉన్న ఆలయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతవరణం నెలకొనే అవకాశం మెండుగా కనిపిస్తుంది. డీనరి చైర్మన్ తన స్వలాబం కోసం చేసుకున్న రాజకీయంలో ప్రశాంతంగా ఉన్న సంఘంలో ఓటింగ్ చిచ్చు పెట్టి మౌనంగా ఉన్న డీనరి చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు సంఘ పెద్దలు, కాలనీ ప్రజలు వాపోతున్నారు.

## సంక్షేమ పథకాలు అంధించడమే కూటమి లక్ష్యం

**ఆస్పరి, జూలై 25, ప్రభాతవార్త :**

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రధాన లక్ష్యమని ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఏపిఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పూలనాగరాజు తెలిపారు శుక్రవారంం మండల పరిధిలోని నగరూరు గ్రామంలో టిడిపి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్ళి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ప్రజా శ్రేయస్సురై చేపట్టిన పథకాలు గురించి వివరించారు. ముందుగా టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నాయకులకు మాజీ ఎంపిటిసీ ఎల్లప్ప, గోపాలు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మామీని అమలు చేస్తున్నామని ఇప్పటికే కొన్ని అమలు చేయడడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.. అలాగే ప్రజాల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, జీవన్‌కుమార్, వెంకటేశ్వరచౌదరి, ఎంపిటిసిలు నరసన్న, రహీంతుల్లా, నాయకులు రాఘవేంద్ర, బధ్రిస్వామి, ప్రసాద్, అంజినయ్య, శివకుమార్, రాజ్‌కుమార్, మేకల రంగనాథ్, సతీష్‌కుమార్, యుగంధర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన

**పత్తికొండ, జూలై 25, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలను పరిష్కారించాలని ఐఏఎల్‌న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తెలిపారు. ఈ సంధర్భంగా నా ్యయవాదుల సంఘం ఐఏఎల్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య, సీనియర్ న్యాయవాదులు పి.ఎల్లారెడ్డి, ఏ.సత్యనారాయణ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా నన్యాయవాదులకు తక్షణమే రక్షణ చట్టం తీసుకురావాలని, అదే విధంగా న్యాయవాదులకు బార్ కౌన్సిల్ వాళ్ళు వెల్ఫేర్ పండదు కింద ఆరు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, మ్యాచింగ్ గ్రాండ్ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల నుంచి పది లక్షలు చేయాలని, రాష్ట్రంలో జూనియర్ న్యాయవాదులకు రూ.5వేలు నుంచి రూ.10వేలకు పెంచి స్టైఫండ్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్నటు వంటి డెత్ బెనిఫిట్స్ తక్షణమే రిలీజ్ చేయాలని, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్‌బాబు, నారాయణస్వామి, నరసింహాచారి, శ్రీకాంత్‌రెడ్డి, దామోదర్‌ఆచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానాలకు నూతన చైర్మన్ల ఎన్నిక

**బండిఆత్మకూరు, జూలై 25, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని కడమలకాల్వ గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానానికి ఈర్నపాడులో శ్రీఈశ్వరచెన్నకేశవ కోదండ రామస్వామి దేవస్థానాలకు శింగవరం గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానాలకు నూతన చైర ్మన్లు ప్రమాణస్వీకారం చేసినట్లు అయాదేవస్థానాల ఆలయఅధికారి నాగప్రసాద్, ఇన్‌స్పెక్టర్ హరిచంద్రరెడ్డి తెలిపారు శ్రీచెన్న కేశవసా ్వమి దేవస్థానం చైర్మన్‌గా అనకల బాలన ్న సభ్యులు వడ్డె చిన్నవెంకటేశ్వర్లు, పుల్లమ్మ, అంకమ్మ, రామసుబ్బమ్మ, లక్ష్మీదేవి శ్రీనివాసులు, శివప్రసాద్, శారద, శ్రీనివాసులు,శ్రీఈశ్వర చెన్నకేశవ కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్‌చిన్న కాశన్న, సభ్యులుగా లక్ష్మీదేవి, చింతలపుల్లమ్మ, పెద్ద వెంకటేశ్వర్లు, రమాదేవి, శశికళ, సీతారాముడు, వెంకటేశ్వర్లు, నాగయ్య, కృష్ణమోహన్‌రావు, శ్రీవెంకటేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్‌గా శివసాయి సంజన్న నాయుడు, సభ్యులుగా నాగభూషణం వెంకటసుబ్బయ్య, శాంతకుమారి, కృష్ణమోహన్‌రావు, లక్ష్మీతోలశమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, సాయి భారతి కరణం విజయ్‌కుమార్‌లు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన ధర్మకర్తలిమండలి చైర్మన్లను కార్యవర్గసభ్యులను కడమలకాల్వ టిడిపి నాయకులు మద్దిగారి బలరాముడు మద్దిగారి భూపాల్, పుష్పరాజ్, పాపయ్య, పిట్టం రామకృష్ణారెడ్డి, శంకర్, శింగవరం సర్పంచ్ రామసుబ్బయ్య తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సాగుచేసిన ప్రతిరైతు పంటల నమోదు చేయించుకోవాలి

- ఏఓ ఉషారాణి

**దేవనకొండ, జూలై25, ప్రభాతవార్త ;**



మండలంలో ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగుచేసిన రైతులు తప్పనిసరిగా పంటల నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) ఉషారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది చేపట్టిన పంటల నమోదు కార్యక్రమాన్ని ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంటలను సాగుచేసిన రైతులు రైతుసేవా కేంద్రాలకు వెళ్లి రైతు యొక్క పొలం పాసు పుస్తకం జిరాక్స్, బ్యాంకు ఖాతా, వన్‌బీ, పంటల నమోదు దరఖాస్తు ఫారం వివరాలను రాసి రైతుసేవా కేంద్రం అధికారులకు అందించాలన్నారు. దీని ద్వారా అన్నదాత సుఖీభవ పథకం కింద పంటలు దెబ్బతింటే రైతులకు పంట నష్టపరిహారం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఈఓ మల్లికార్జున, అబ్దుల్‌సలాం, వీఏఏ కళావతిభాయి, రైతులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా 108 కుండలాల మహా గాయత్రి యజ్ఞా కలశ శోభాయాత్ర

**కర్నూలు విద్య, జూలై 25, ప్రభాతవార్తః**



శ్రీగాయత్రి పరివార్ హరిద్వార్ వారి పర్యవేక్షణలో కర్నూలు జిల్లా గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత భగవతిదేవిజన్మ శతాబ్ది పురస్కరించుకొని నగరంలోని శ్రీలక్ష్మీనారాయణ కల్యాణమండపం బళ్లారి రోడ్డులో 108 కుండలాల గాయత్రి మహా జ్ఞానయజ్ఞం సందర్భంగా బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణ మండపం వరకు గాయత్రి యజ్ఞ కలశాల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాటాలు గాయత్రి మహాయజ్ఞ ్ఞం మంత్రంతో మహిళలకు కలశాలు భక్తితో శిరంలపై దాల్చి ఊరేగింపుగా మూడుకిలోమీటర్ల దూరం భక్తి ప్రవర్తనతో పాదయాత్ర కొనసాగించారు ఈ యజ్ఞానికి ప్రతిఒక్కరు హాజరు కావచ్చని సాంప్రదాయ దుస్తులతోరావాలని నిర్వాహకులు గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాధ్‌రెడ్డి, లక్ష్మీ సరోజ గాయత్రి ఉపాసకులు నరసప్ప, బాలకృష్ణస్వామి ఆచారి, రాము ఆచారి తదితరులు తెలిపారు. 26, 27 తేదిల్లో శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో హరిద్వార్ నుంచి వచ్చిన భువన గాయత్రి వేదపండితుల ఆధ్వర్యంలో యజ్ఞకార్యక్రమం జరుగుతుందన్నారు.

## ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం ఫెర్టీ9 సెలబ్రేషన్స్..

**కర్నూల్ హాస్పిటల్, జూలై 25, ప్రభాతవార్త :**



ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ కర్నూల్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, అత్యాధునిక తి। ఆధారిత సెమెన్ ఎనలైజర్, లెన్సూక్ ఎక్స్12 ప్రో ను పరిచయం చేస్తూ, సంస్థ సంతానోత్పత్తి సంరక్షణ రంగంలో తన నూతన దిశను ప్రకటించింది. ఈ ఆవిష్కరణతో, సంస్థ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని తన అన్ని కేంద్రాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసిన తొలి ఐవిఎఫ్ చెయిన్‌గా నిలిచింది. ఇది ఖచ్చితమైన రోగనిర్ధారణ మరియు సమగ్ర పునరుత్పత్తి సంరక్షణ పట్ల దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఫెర్టీ9 సహాయంతో గర్భధారణకు చేరుకొని విజయవంతంగా బిడ్డలను పొందిన జంటలు ఈ వేడుకలో పాల్గొని, తమ ప్రయాణాలను పంచుకుంటూ, ఆశను పునరుజ్జీవింపజేసే తమ స్వంత కథలను అందించారు. టుగెదర్ ఇన్ ఐవిఎఫ్" ప్రచారానికి ప్రాతినిధ్యంగా నిలిచిన ప్రతీకాత్మక కేక్ కటింగ్ వేడుక, సంఘీభావాన్ని, సమిష్టి ఆశయాన్ని చాటి చెప్పింది. భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (గినీళి) జనాభా స్థిరత్వాన్ని కొనసాగించేందుకు అవసరమైన స్థాయి అయిన 2.1 కంటే తక్కువగా 1.9కి తగ్గిన నేపథ్యంలో, ఈ పరిణామం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ఈ సంఖ్యలు తక్కువగా ఉండి, వరుసగా 1.7 మరియు 1.8కి చేరాయి. ఈ స్థితిలో, సమగ్ర మరియు సమానమైన సంతానోత్పత్తి సంరక్షణ అవసరం మరింత కీలకంగా మారింది - ముఖ్యంగా పురుషుల వంధ్యత్వం వంటి కీలక అంశాలను గుర్తించి, వాటిపై సమగ్రంగా స్పందించే అత్యవసరత ఇప్పుడు ఎప్పటికన్నా ఎక్కువగా ఉంది. "దీవితి ఫ్రాగ్మెంటేషన్ ఇండెక్స్ (దీనీ।) స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు, గర్భస్రావం రేట్లు 20–25 శాతానికి పెరిగే ప్రమాదం ఉంది, అంతేకాకుండా దీనితో పాటు తక్కువ జనన బరువు మరియు ముందస్తు పుట్టుకల అవకాశాలు కూడా పెరుగుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు," అని డాక్టర్ సుశృత, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ఫెర్టీ9 తెలిపారు. "ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, మనం నిమిషాల వ్యవధిలోనే వేలాది వీర్యకణాలను విశ్లేషించగలుగుతాము. డిఎన్ఏ సమగ్రతను ఖచ్చితంగా అంచనా వేసి, మరింత సమాచార ఆధారిత చికిత్సా ఎంపికలు చేయడం సులభమవుతుంది. దీని ద్వారా అధిక నాణ్యత గల వీర్యాన్ని గుర్తించడానికి, పిండం అభివృద్ధిని మెరుగుపరచడానికి మరియు సంతానోత్పత్తి చికిత్సల విజయశాతం పెంచడానికి మాకు గణనీయమైన తోడ్పాటు లభిస్తుంది," అని ఆమె వివరించారు. కర్నూల్ బ్రాంచ్ వారు డాక్టర్లు మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇబ్రహీం నాయక్ మృతి చెందడం బాధాకరం బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్, జూలై 25, ప్రభాతవార్త :**



ఇబ్రహీం నాయక్ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టనానికి చెందిన రాయల్ జిరాక్స్ చాంద్ నాయక్ తండ్రి ఇబ్రహీం నాయక్(72)సం (రిటైర్డ్ శిగిది డ్రైవర్) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామునా 2.30 సమయంలో స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గతి ప్రాప్తించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసా ఇచ్చారు.

## కంపమళ్ల గ్రామంలో రాత్రిబస, పల్లె నిద్ర, కార్యక్రమం ఏర్పాటు.

**కోవెలకుంట్ల, జూలై 25, ప్రభాతవార్త :**



ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్ నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి ప్రమోద్ గారి సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కంపమళ్ళ ఫ్యాక్షన్ గ్రామంలో నేడు కోయిలకుంట్ల ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సమస్యలను పరిష్కరిస్తాం..!

- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, జూలై25, ప్రభాతవార్త ;**



ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థా ్థనిక కార్యాలయంలో ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉంటూ ఆదుకుంటామని హామీ ఇచ్చాడన్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహారీగోడ నిర్మించాలని గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. నియోజకవర్గంలో ప్రి గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకొస్తే పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది సమయ పాలన పాటించాలి

**కొత్తపల్లె, జూలై 25, ప్రభాతవార్తః**

వైద్యాధికారులు మరియు వైద్యఆరోగ్యసిబ్బంది సమయ పాలన పాటించాలని నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ వైద్యసిబ్బందికి సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలో ఉన్న కొత్తపల్లె ప్రభుత్వ వైద్య ్యశాలను అకస్మిక తనిఖీ చేశారు. రిజిష్టర్‌లు వైద్యసేవలు వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలలోని శివపురం చెంచుగూడెంలో 104 సంచార చికిత్సను సందర్శించి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్నిపరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు. గ్రామాల్లో ఉన్నగర్భవతుల కోసం చేయాల్సినవైద్యసేవలన్ని సకాలంలో అందించాలన్నారు. ప్రతి గర్భవతి కాన్పుసమయంలో ప్రైవేట్‌వైద్యశాలకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చేవిధంగాచూసుకోవాలన్నారు. అలాగే శుక్రవారం ఏర్పాటుచేసిన ఫ్రైడే డ్రైడే కార్య క్రమం పాటించేవిధంగా వారానికి ఒకసారి మనం వాడుతున్న నీటిని నిల్వ ఉంచకుండా పూర్తిగా బయటకు చల్లి శుభ్రం చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు దీపా నాగవేణి, మహమ్మద్ బేగ్, షబ్బీర్, జుబేద వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధుల సేవలో ఐరేళ్ల దృవ..

: చదివేది రెండవ తరగతి చేసే పనులు అద్భుతము : ఉదయం వృద్ధుల సేవ : సాయంత్రము దేవుడి పూజ, అటు చదువు : దృవ సేలకు వృద్ధుల కళ్లల్లో ఆనందము : చిన్ని వయసులోనే సేవా కార్యక్రమాలకు సెల్యూట్

**నంద్యాల, జూలై 25, ప్రభాతవార్తప్రతినిధి :**



స్నేమా వృదాశ్రమములో నిర్వహకులు సోమిరెడ్డి, సావిత్రమ్మల మనుమడు దృవ చేస్తు సేవలకు అక్కడున్న వృద్ధుల కళ్లలో అనందనము పెల్లు వెత్తుతుంది. చదివేది రెండవ తరగతి చేసే సేవా పనులు అద్భుతము పూర్తి వివరాలోకి వెళ్లితే అ కుటుంబము అంతా వృద్ధుల సేవలోనే 25 ఏల్లుగా వృద్ధుల సేవలో తరిస్తుంది. సృష్టితో ఎన్నో జీవరాసులు జీవం పోసుకుంటున్నాయి. జీరాశులతో రంగు రంగులు పుష్పాలు పకృతి సౌందర్యము గల గల పరే జలపాతము దగ్గమైన అడువులు ఎత్తైన కొండులు కనువిందు చేసే అందాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి వాటిని తిలకించు అదృష్టాన్ని భగవంతుడు మానవునికి ఇంచాడు. జన్మలోకెల్ల మానవ జన్మఎంతో శ్రేష్టమైనంది. అలాంటి జన్మలో ఎన్నో కష్టాలు. సుఖాలు పెట్టాడు. సమాజములో వీమానవతా



విలువలు పూర్తిగా క్షీంచి పోయాయి. కని పెంచిన తల్లిదండ్రలను సైతము కొందరు కనికరము లేకుండాముసలి తనములో కంటిక రెప్పలా చూడాల్సిన సమయంలో వారు సంపాదించిన వాటిని తీసుకుని వారిని చివరికు వృదాశ్రమంలో చేర్చుతున్నారు. వివాహాము అయిన మొదల్లో తనము ఒక కుమారుడు పుట్టితే వారి బుడి బుడి నడకలను చూసి ఎంతో అనందము పడ్డా తల్లి దండ్రులు వారికి విద్యా బద్ది చెప్పడానికి రెక్కలు ముక్కలు చేసుకుని చదివిస్తే అలాగే ప్రయోజకుని చేస్తే వారికి వివాహాము అయిన పిదప తల్లిదండ్రు సంపాదించిన దానికి స్వాదీనము చేసుకుని వారు బారము అన్నట్లుగా వృదాశ్రముల్లో వదలి వెల్లుతున్నారు. అలాంటి వృద్ధుల కోసం నేను న్నాను అంటు స్నే వృద్యాశ్రమంలో దృవ ముందుకు వచ్చి సపరియలు చేస్తున్నారు. నంద్యాల పట్టణంలోఇని 25 ఏళ్ల క్రితము కేవలము 5మందితో చిన్నకొట్టముతో స్నేహా వృద్ధాశ్రమమును స్వామిరెడ్డి సావిత్రమ్మ దంపతులు ఏర్నాట్లు చేశారుఅయితే కొందరి దాతల సహకారములో పట్టణశివారుల్లో స్తలము కొనుగోలు చేసి అక్కడ భవనము కట్టి అక్కడే నివారము ఉంటు అశ్రమాన్ని నడుపుతున్నారు. ప్రస్తుతము ఇక్కడ 100 మంది వృద్దులుంటున్నారు. అలాగే స్వామిరెడ్డి కొడుకు కోడులు కూడ వృద్దులకు సేవకు అంకితము అయ్యారు. ఇంతా ఒకటి అయితే వారి అరుసంవత్సర దృవ నేను సైతము వృద్దుల సేవలో అంటు ఉదయం అరుగంటలకే వృద్దుల సేవలో అంకితము అవడము జరుగు తుంది. ఈ దృవ యస్‌డిఅర్ స్కూల్లో రెండవ తరగతి చదువతున్నాడు అయితే ఇంటికి వచ్చిన తరువాత



తన దినర్యలో బాగంగా ఉదయము 5గంటలకే లేవము కలాకృత్యాలు అయిన పోయిన తర్వాత నేను ఉన్నాను అంటు వృద్దులను వీల్‌చేర్‌లో గదుల నుంచి బయటకు తీసుకుని వచ్చి నానమ్మ వారికి పల్లు, తోమ్మింఇచ స్నానాలకు అవసరమైయే వేడినీటిని అందిస్తూ సహయాం చేస్తున్నాడు స్నాఆల అన్ని అయిపోయిన తర్వాత పైపు తుసుకుని అప్రాంతం అవంతా నాన్నమ్మకు తోడుగా పైపు తో నీటిని అందించే సహాయం చేస్తు న్నాడు. సాన్నాలు చేసిన అందరిని తిరిగి తిరగి వారి వారి గదుల్లో కూర్చోబెట్టి అశ్రమంలో చేసిన టిఫన్ అందరికి ఇచ్చి వారి మద్యలోనే కూర్చొని తిన దాదాపు 8గంటలకు స్కూలు వెల్లి చదువుకునే ఆఉ సాయంత్రంస్కూలు నుడంఇ వచ్చి కాపేపే అటపాటు లో తేలాయాడి హోమ్ వర్క్ చేసుకుఇ కాసేపు చదవి తరిగి వృద్ధు అవసరాలను తీరుస్తూ అయన దృవ నిత్యకృత్యము అయింది. ఇలాంటి వారిని కన్న తల్లిదండ్రుల జన్మదన్యము.

## శక్తియాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**చాగలమర్రి, జూలై 25, ప్రభాతవార్తః**



శక్తియాప్ పట్ల విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సురేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీవాసవీ జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు శక్తిటీమ్ అధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టాలని సోషల్ మీడియా ప్రభావానికి గురికావద్దన్నారు. అపద సమయంలో శక్తి హెచ్ఓఎస్ కాల్‌ను ఉపయోగించి పోలీసుల సహాయం ఏవిధంగా పొందవచ్చునో వివరించారు. అలాగే సైబర్ క్రైం, బాల్య వివాహాలు, క్రైం అగేనెస్ట్ ఉమెన్ యూటీంగ్‌కు సంబంధించి చట్టాలతో పాటు మొబైల్ వాడడం వల్ల కలిగి అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిని్సపాల్ షాబుద్దిన్, ఓబులేసు, రామకృష్ణ, భగవాన్, శక్తిటీమ్ సభ్యులు ఉమెన్ పిసి సుబ్బలక్ష్మి పిసి బిలాల్, జిఎంఎస్‌ఎలు రమాదేవి, సాగర కుమారి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శానిటేషన్, సీజనల్ వ్యాధులపై దృష్టిసారించాలి

**పాములపాడు రూరల్, జూలై 25,ప్రభాతవార్తః**



గ్రామాల్లో శానిటేషన్, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఎంఎల్‌హెచ్‌పి, ఇంజనీరింగ్ అసిసె ్టంట్‌లకు సమావేశం నిర్వహించారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల, కలుషిత నీటి పట్ల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచాలన్నారు. తాగునీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గులాబి షా, ఈవోఆర్డీ సులోచన,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సువర్చ్ల పాల్గొన్నారు.

## రైతులు ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఆళ్లగడ్డ, జూలై 25, ప్రభాతవార్తః**



ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద తుఫానులు, కరువు, అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటల ఇన్సు రెన్స్ పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పిఎం ఎఫ్‌బివై కింద తుఫానులు, కరువు అకాల వర్షాల నుండి రైతులను ఆదుకునేందుకు దిగుబడి అధారిత పథకంలో భాగంగా నంద్యాల జిల్లాకు మినుము, మొక్కజొన్న పంటలు వర్తించబడినాయన్నారు. మినుము ఎకరాకు 190 రూపాయలు, మొక్కజొన్న ఎకరాకు రూ.660లు చెల్లించి ఈనెల 31 తేదిలోపు పంట ఇన్సు రెన్స్ చేయించుకోవాలన్నారు. ఇందుకు పంట వేసిన సర్టిఫికెట్ (రైతు సేవాకేంద్రంలో లభిస్తుంది) పట్టాదార్ పాసుబుక్కు జిరాక్స్, అధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు జిరాక్స్ లతో సిఎస్‌సి నందు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రైతులకు ఎత్తిపోతల పథకం ద్వారా తాగునీరు అందించాలి

**కొత్తపల్లె, జూలై 25, ప్రభాతవార్త ః**



మండలంలోని అన్ని గ్రామాల చెరువులకు సంగమేశ్వరం దగ్గర ఉన్న నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని ఉన్న అన్ని చెరువులకు నింపాలని ఆయన కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే జయసూర్యక సిపిఐ కొత్తపల్లె మండల కార్యదర్శి కేతం వెంకట్, శివుడు యాదవ్ వినతి పత్రం అందజేశారు. కొత్తపల్లె మండలం వర్షాధారంపై అధారపడి ఉందని సంగమేశ్వరం దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి చెరువులకు నీరు నింపు రైతులను అదుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 2004లో కొత్తపల్లె మండలంలోని పేదలకు ఇళ్ళపట్టాలు ఇచ్చి వారికి ఎంతవరకు స్థలాలు చూపించలేదన్నారు. వారి స్థలాలు చూపించి బీదు కుటుంబాలను అదుకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో సిపిఐ నాయకులు తత్తరి మోక్షసురుడు, సుగాలి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డోన్‌లో జరగబోయే సిపిఐ మహాసభలకు తరలిరండి

**కొలిమిగుండ్ల, జూలై 25, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఏఐటియుసి మండల ప్రసిడెంట్ వడ్డె మహేష్ శుక్రవారం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీ, కార్మిక, వ్యవసాయ కర్షక పేదలకు ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా నిరుద్యోగులకు, యువతకు నిరాశ చూపిస్తు ఇచ్చిన హామిలు అమలుచేయలేక సాకులు చెబుతూ ప్రభుత్వం తప్పించుకుంటుందని ఆయన అన్నారు. సిపిఐ ఎర్రజెండా కార్మికులకు కూలీల నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తు ముందుకు దూసుకెళ్తుంది సిపిఐ జెండా అన్నారు. ఇప్పటి 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని నిర్విరామంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఈనెల 30,31 తేదిల్లో జరిగే రెండవ జాతీయ మహాసభలకు కార్మికులు, మేధావులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు ఈ మహాసభలకు తమ ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కొలిమిగుండ్ల సిపిఐ కార్యదర్శి బోయ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కంబగిరిస్వామి, దేవా, నాగరాజు, కళ్యాణ్, కంబయ్య, నన్నె తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో జనసేన పార్టీ నాయకుల సంబరాలు

**వెల్దుర్తి, జులై25, ప్రభాతవార్త :**



తమ అభిమాన నటుడు,నాయకుడు,జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సినిమా హరిహారవీరమల్లు వెల్దుర్తిలో రిలీజ్ సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో ముందు రోజు రాత్రి నుంచే జనసేన పార్టీ జిల్లా నాయకులు నాయకల ్లబాబ్జి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చారు. డప్పుల మోతతో గౌరీ థియేటర్ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. కార్యకర్తలకు, అభిమానులకు వారు మిఠాయిలు పంపిణీ చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో తామంతా నడుస్తూ సేవా కార్యక్రమాలు చేస్తామని జిల్లా జనసేన పార్టీ నాయకులు నాయకల్లు బాబ్జి అన్నారు.రాబోవు రోజుల్లో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## చెరువుల నీటి మళ్లింపు ప్రాజెక్టుకు కె.యి క్రిష్ణమూర్తి పేరు పెట్టాలి

**క్రిష్ణగిరి, జూలై25, ప్రభాతవార్త :**



చెరువుల నీటి మళ్లింపు ప్రాజెక్టుకు మాజీ ఉపముఖ్యమంత్రి కె.యి క్రిష్ణమూర్తి పేరు పెట్టాలి మండల టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్,మండల టి.డి.పి అధ్యక్షుడు కటారు కొండ మర్రిశ్రీరాములు, ప్రదాన కార్యదర్శి మాదపురం గురుస్వామి అన్నారు. శుక్రవారం ఆలంకొండలో వారు పాత్రికేయులతో మాట్లాడు తూ 67 చెరువులకు నీటిని మళ్లింపు ప్రాజెక్టుకు కె.యి క్రిష్ణమూర్తి ఉపముఖ్యమంత్రి రెవెన్యూశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎనలేని కృషి చేశాడన్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద ఈ ప్రాంత కరువు తీవ్రతను తెలియజేసి చెరువులకు నీటిని నింపితే రైతుల కష్టాలు తీరుతాయని ఆయన దృష్టికి తీసుకొని వచ్చి ఈ ప్రాజెక్టును తీసుకొని వచ్చారు. ఈరోజు ఆయన చేసిన కృషికి ఈ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని వారు అడిగారు. ఈ కార్యక్రమంలో ఆలంకొండ గ్రామానికి చెందిన రైతులు జి.లక్ష్మినారయణ, రఫీసాహెబ్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో తరలిరండి

**కర్నూలు, జూలై25, ప్రభాతవార్తప్రతినిధి :**



కె జగన్నాథంఆగస్టు 9 10 11 తేదీల్లో కర్నూల్ నగరంలో జరిగే సిపిఐ 24 వ జిల్లా మహాసభలు అధిక సంఖ్యలో జనాలు తల్లి రావాలనిజిల్లా మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు కె జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఇండ్ల స్థలాల సాధన సమితి సమావేశం రబియా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న జగన్నాథం మునేప్ప లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతా ఉన్న ఇండ్ల స్థలాలు లేని పేదల ప్రజల బ్రతుకులు మారడం లేదని పేద ప్రజల కుడు గుడు కోసం నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24 వ జిల్లా మహాసభలు ఆగస్టు 9 10 11 తేదీల్లో కర్నూల్ నగరంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని 9వ తేదీన వేలాది మందితో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ గారు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఈ ర్యాలీ బహిరంగ సభ విజయవంతం కోసం పట్టణంలోని పేద ప్రజలందరూ ఇండ్ల స్థలాల సాధన సమితి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు దంభోళం శ్రీనివాసరావు , సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఇండ్ల స్థలాల సాధన సమితి నాయకులు నాయకురాలు అల్లా బి వెంకటేశ్వరమ్మ, బుడ్డాల బువ్వమ్మ, మహేష్ ఇమంబి శాషాబి, ఆశాబి, హిమంబి , మహేష్, షేక్ సాహిద్, మద్దిలేటి, కృష్ణా నాయక్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు,

## పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**జూపాడుబంగ్లా, జూలై,25 ప్రభాతవార్త :**



పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో శుక్రవారం వేల్పుల ఏసన్న ఆధ్వర్యంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రథమ మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్య అధితులుగా సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సినీయర్ నాయకులు చెరుచెర్ల గాబ్రేల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు పేదలకు ఇసా్తమని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని గాలికివదిలి వేసిందని ఆరోపించారు. నూతనంగా ఒంటరి మహిళలకు, కిడ్ని బాదితులకు పెన్షన్లు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. రైతులకు అన్నదాత సుకిభవ కింద రూ.20 వేలు రైతుల అకౌంట్లుఓ జమచేస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు మాటమార్చి కేంద్రం కిసాన్ సల్మాన్ నిది విడుదల చేసినపుడు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా నరసింహులు, గ్రామ కార్యదర్శిగా వేల్పు ఏసన్నను ఎన్నుకున్నారు. కమీటి సభ్యులుగా గణేష్, గొల్ల సోమప్ప,మహభూబ్ భాష, అన్వర్, ఆశబి, నాగన్న, శ్రీనివాసులు, బ్రహ్మమయ్యలు ఎంపికైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామన్న, బేబి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో శ్రావణమాసం శివచతుస్సప్తాహ భజనలు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై25, ప్రభాతవార్త :**

శ్రావణమాస ప్రారంభం సందర్బంగా ఆలయ ప్రాంగణంలోని వీరశిరోమండపంలో శుక్రవారంనాడు శివచతుస్సప్తాహ భజనలు ప్రారంబించడం జరిగింది.ఈ ప్రారంభం కార్యక్రమంనకు శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు,అర్చకస్వాములు,అధికారులు పాల్గొన్నారు.కాగా ఈ భజనలో ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకులు సంకల్పాన్ని పఠించారు.అనంతరం భజన కార్యక్రమం ర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత శాస్త్రోక్తంగా చండీశ్వరుస్వామివారికి విశేష పూజలు జరిపించబడ్డాయి.ఈ పూజల అనంతరం శివప్రణవ పంచాక్షరీనామ భజనను ప్రారంబించబడింది.కాగా కర్నూలు నగరానికి చెందిన అయిదు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన రెండు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేయాడానికి అవకాశం కల్పించబడింది.

## సిపిఎం పార్టీ సభ్యులు పోరాటాలకు సిద్ధం కావాలి

**ఆస్పరి,జూలై 25,ప్రభాతవార్త:**

కేంద్రంలో నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడ కూడా ప్రజా సమస్యలు పరిష్కారించలేదని, రాష్ట్రాల విభజన హామీలు కానీ ప్రత్యేక హోదాని, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించలేదని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ సభ్యులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆస్పరి, దేవనకొండడ మండలాల పార్టీ సభ్యులకు కైరుప్పల గ్రామంలో పాత సచివాలయంలో రాజకీయ శిక్షణా తరగతులు మండల కమిటీ సభ్యుడు కె.మల్లేష్, దేవనకొండ మండల కమిటీ సభ్యులు మాభాష అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు పూర్తి కావడంతో నేటికి ఆంధ్రప్రదేశ్ అనేక రంగాల్లో కోలుకోలేకపోతుందని, కీలకమైన వ్యవసాయం,పరిశ్రమలు,సేవా రంగాలు విభజన పూర్వస్థితిని చేరుకోలేక పోతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం ముసుగు వేసుకొని మోడీని బలపరుస్తూనే ఉందని, నేడు టిడిపి,జనసేన ప్రభుత్వం బీజేపి కూటమిలో చేరి సంపూర్ణంగా బలపరుస్తున్నాయి. రాబోయే రోజులలో ప్రజా సమస్యల పరిషాక్కరించాలని పోరాటాలకు సిద్ధం కావాలని నాయకులు పార్టీ సభ్యులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలకృష్ణ, మసాల రవి, పెద్ద వీరభద్రి, రవి, శేఖర్, సూరి, పెద్ద రంగన్న, కాశన్న, నరసింహ్మలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**నందికొట్కూరు, జూలై 25, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం,నందికొట్కూరు సిఐటియు కార్యదర్శి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలో మూడు లక్షల 50వేలు మంది ప్రభుత్వ సంస్థలు ధార్మిక సంస్థలు, వివిధ శాఖల్లో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీలు తమ అధికారం కోసం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని వాగ్దానాలు చేస్తున్నారని, కానీ ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత వారి గురించి పట్టించుకోవడం లేదన్నారు. కావున ఇప్పటికైన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉస్మాన్ పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

**తుగ్గలి, జూలై 25, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకొని ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం అంటూ సుపరిపాలన అంధించడంతో ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా సుపరిపాలన...తొలి అడుగు కార్యక్రమాన్ని 30 రోజుల పాటు మండలం వ్యాప్తంగా నిర్వహించి దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అంధించిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగిందన్నారు..కూటమి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, అన్నా క్యాంటీన్, ఇప్పటికే అమలు చేయగా త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు అమలు అవుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికే చాల వరకు అమలు అయ్యాయని, ఇంకా ఏమైనా సమస్యలు, తప్పిదాలు ఉంటే తెలుసుకొని వాటిని పరిష్కారించేందుకు కూటమి ప్రభుత్వం ఇంటింటా తొలి అడుగు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నాయకులకు, కార్యకర్తలకు అభినంధనలు తెలిపారు.

## సొసైటి చైర్మన్‌గా అప్ప వేణుగోపాల్ భాధ్యతలు స్వీకరణ

**తుగ్గలి,జూలై 25,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఉప్పరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతనంగా ఎన్నికైన చైర్మన్‌గాఆ ఉప్పరపల్లి అప్ప వేణుగోపాల్, డైరెక్టర్లుగా రాంపురం భీమలింగప్ప చౌదరి, చిన్న పెద్దయ ్యలు ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, సర్పంచ్ ఓబులేషు, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, సీనియర్ నాయకులు వెంకటస్వామి, మాజీ ఎంపిపిలు గురుస్వామి, చంద్రన్న, బీసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, ఎస్టీ సెల్ నాయకుడు రామునాయక్, నీలాప్రసాద్, నీలా మనోహార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చైర్మన్ అప్ప మాట్లాడుతు తనపై నమ్మకంతో ఉప్పరపల్లి సొసైటి చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమాం ్ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొసైటిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సొసైటి సిబ్బంది నాగరాజుతో పాటు పలువురు వారికి అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడుచౌదరి, బాలన్న, తిమ్మయ్యచౌదరి, మిద్దె వెంకటేష్, చక్రపాణి,మిద్దె రవ, విశ్వనాథ్, అప్ప జగన్‌మోహాన్, రాంపురం మల్లయ్య,మోహాన్, సోమశేఖర్‌గౌడ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## పంచాయితీల పురోగతికి చర్యలు తీసుకోవాలి

**తుగ్గలి, జూలై 25, ప్రభాతవార్త :**

ప్రతి గ్రామ పంచాయితీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని డిప్యూటి ఎంపిడివో శ్రీహారి తెలిపారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ పురోగతి సూచిక వెర్షన్ 2.0.2023-24 ఆర్థిక ఏడాదికి సంభంధించి పంచాయితీ కార్యదర్శిలకు, సర్పంచులకు శిక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయితీ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా తొమ్మిది థిమ్ లకు సంభంధించి గ్రామమ మండల స్థాయిలలో అభివృద్ధి ప్రగతికి సంభంధించి మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఏవో మహాబూబ్‌బాష, పంచాయితీ కార్యదర్శిలు రామకృష్ణ, గోపాల్,నారాయణస్వామి, రాజునాయక్, రామాంజనేయులు, శ్రీను, శివ,సర్పంచ్‌లు కమల్‌బాష, అన్వర్‌బాష, రాములు, విజయ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్ర గ్రామదేవతకు విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై25, ప్రభాతవార్త :**

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులు దిగ్విజయంగా పూర్తి..

**: యథావిధిగా అదే వేళల్లో తాగునీటి సరఫరా : నగరపాలక సంస్థ కమిషనర్**

**కర్నూలు, జూలై 25, ప్రభాతవార్త :**
శుక్రవారం నగరానికి తాగునీరు అందించే వ్యవస్థలో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మత్తు పనులను శుక్రవారం మధ్యాహ్నం విజయవంతం పూర్తి చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ పంప్‌హౌస్‌కు ముడినీరు అందించే 1200 ఎంఎం ప్రధాన పైప్‌లైన్, లీకేజీల కారణంగా గత మూడు రోజులుగా నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్ కోసం సుమారు 60 మందితో జాతీయ రహదారిపై దాదాపు 130 అడుగుల వెడల్పులో, 20 అడుగుల లోతులో లీకేజీల కోసం తవ్వడం జరిగిందని తెలిపారు. గత మంగళవారం నుండి ప్రారంభమైన పనులు, లీకేజీలను గుర్తించేందుకు నగరపాలక సిబ్బంది, హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన నిపుణుల సహాయంతో రాత్రింబవళ్లు నిర్విరామంగా బాగా శ్రమించారని కొనియాడారు. రెండు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని తొలుత భావించగా, అనుహ్యంగా 5 లీకేజీలు బయట పడటం కారణంగా, వాటిని మరమ్మత్తులు చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడటంతో కొంత ఆలస్యంగా శుక్రవారం



మధ్యాహ్నానికి పనులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా తాగునీటిని సరఫరా చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మునుపటి వేళల్లోనే ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నామని, సరఫరా ఆలస్యమవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. దీని కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశామన్నారు. గత మూడు రోజులుగా సంయనం పాటించి, నగరపాలక సంస్థకు సహకరించిన ప్రతి పౌరుడుకి, ప్రజాప్రతినిధులకు, జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టిన జాతీయ రహదారుల అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాత్రింబవళ్లు



శ్రమించి పనులను విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. కాగా సంతోష్ నగర్ వద్ద పూర్తైన మరమ్మత్తు పనులను శుక్రవారం మేయర్ బి.వై. రామయ్య పరిశీలించారు. నగరపాలక కంట్రోల్ రూంను అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పరిశీలించారు.

# పేదరికాన్ని నిర్మూలించడమే పి4 విధాన లక్ష్యం

**సహాయం చేసే పెద్ద మనస్సు వారు ముందుకు రావాలిసబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**

**ఆదోని, జూలై 25 ప్రభాతవార్త :**
పేదరికాన్ని నిర్మూలించడమే పీ4 (ప్రభుత్వ ప్రైవేట్‌ప్రజలభాగస్వామ్య) వ్యవస్థ లక్ష్యమని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని పట్టణం లోని దానిష్ హాల్ నందు స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 (ప్రభుత్వ ప్రైవేటు ప్రజలభాగస్వామ్య) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థసారథి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డి.ఎస్.పి హేమలత, ఎంపీపీ దానమ్మ, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ రమేష్,ఎంపీడీవో జనార్ధన్, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంఘాల సభ్యులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ మాట్లాడుతూ ....స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధాన కార్యచరణలో భాగంగా ఆర్థిక అంశాలలో పి4 విధానాన్ని ప్రవేశపెట్టి నియోజకవర్గం అభివృద్ధి చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు,



మధ్యతరగతి, ఉన్నత వర్గాలవారు ఉంటారని... అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేదలను ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు/సంస్థలు ముందుకు వస్తే పి4 విధానంలో భాగస్వాములను చేస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. ఆదోని నియోజకవర్గం నుంచి దిగువ దారిద్య రేఖకు ఉన్న 6,600 కుటుంబాలను గుర్తించామని అందులో రూరల్ నందు 3,300 అర్బన్ 3,300 కుటుంబాలను గుర్తించామని వాటిలో ఇప్పటి వరకు 1,800 బంగారు కుటుంబాలను 450 మార్గదర్శులు ఉన్నారని తెలిపారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక , నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆదోని శాసనసభ్యులు డా. పి. పార్థ సారథి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన దిశగా ప్రవేశపెట్టిన పి4 (ప్రభుత్వం – ప్రైవేట్ – ప్రజలు – భాగస్వామ్యం) విధానం గొప్ప నిర్ణయం అని అభివర్ణించారు. ఆదోని నియోజకవర్గంలో దిగువ దారిద్ర్య రేఖకు లోబడి ఉన్న 6,600 కుటుంబాలను అధికారులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కుటుంబాలను "బంగారు కుటుంబాల్తుగా పిలుస్తూ, సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రభుత్వ పథకాలతో పాటు మార్గదర్శకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

## పట్టుదలతో సాధన చేసి రాణించండి

**: కర్నూలు మేయర్ బి వై రామయ్య**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 25 ప్రభాతవార్త :**
విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలంటే పట్టుదలతో సాధన చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య అన్నారు. జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలను శుక్రవారం అవుట్ డోర్ స్టేడియంలో ఆయన కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన క్రీడల ద్వారా అవకాశాలు మెండుగా ఉంటాయని తద్వారా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు.తల్లిదండ్రుల తోపాటు క్రీడారంగంలో విద్యార్థులను ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న,జిల్లా ఫ్లోర్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు,జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షుడు సాయికృష్ణ,వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, లక్ష్మి,శేషు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## అధికారులపై కేంద్ర బృందం అసహన

**: బోర్డులు ఏర్పాటు చేయలేదని కేంద్ర బృందం విచారణలో వెల్లడి**

**జూపాడుబంగ్లా, జూలై 25 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై కేంద్రబృందం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గ్రామంలో జరుగుతున్న పనులను శుక్రవారం టీమ్ లీడర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యలో కేంద్ర బృందం పరిశీలించింది. పారుమంచాల గ్రామంలో 2023-24 సంవత్సరాల్లో ఉపాది పనులు ,వాటి రికార్డుల నిర్వాహణ, ఎం బుక్‌లను పరిశీలించారు. ఈ పనులకు సంబందించిన ఎంబుక్‌ల నిర్వహణ సరిగా లేకపోవడంపై అధికారులపై కేంద్రమృందం టీమ్ లీడర్ అసహనం వ్యక్తం చేశారు. 2025- 26 సంవత్సరాలలో గ్రామంలో జరిగిన 196 పనులకు సంబందించిన నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని విచారణలో వెల్లడైంది. లేబర్ బడ్జెట్ కోసం గ్రామ పంచాయితీలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించి నవంబర్, డిశంబర్ నెలలో లేబర్ బడ్జెట్‌ను సిద్దం చేయాల్సి వుండగా ఏప్రిల్ నెలలోనే సిద్దం చేసినట్లు రికార్డులలో నమోదు చేయడంపై అధికారులపై కేంద్ర బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే పంచాయితీకి మంజూరై 15 వ ఆర్థిక సంఘం నిదులకు సంబందించి ఎలాంటి రికార్డులు లేకుండా నిధులు ఖర్చు చేయడం, పంచాయితీ పరిధిలో నిర్వహించే ఐదు కమిటీలకు సంబందించిన రికార్డులు చూపకపోవడంతో కేంద్ర బృందం కార్యదర్శిపై తీవ్రస్థాయిలో మండిపడంతో గతంలో ఇక్కడి పనిచేసి బదిలీపై వెళ్లిన కార్యదర్శి తనకు రికార్డులు స్వాధీనం చేయలేదని ఫాతిమా సమాధానం ఇచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల అమలును బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గ్రామంలో పారిశుద్ధ్యం పనులతోపాటు ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న పలు రకాల పనుల గురించి ఆరా తీసింది. కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామీణ ప్రజలు ఏ రకంగా సద్వినియోగం చేసుకుంటున్నారే విషయాలను బృందం ప్రజలను అడిగి తెలుసుకుంది. మండల మహిళా సమాఖ్య ద్వారా అమలు జరిగే



పొదుపును సంఘాల పనితీరు గురించి వివరాలు సేకరించారు. గ్రామంలో అమలవుతున్న పనులకు సంబందించిన నివేదికలనే కేంద్రానికి పంపిస్తామని బృందం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో కేంద్రం సభ్యులు సూర్యక్రాంత్ ప్రధాన్, ఎంపిడిఓ గోపికృష్ణ, ఏపిడిలు అన్వర్ బేగమ్, దాసు, సర్పంచ్ మోటు బాలయ్య, ఏఈలు బషీర్, నాగేంద్రబాబు, జ్యోతి, ఏపిఎం అంబమ్మ, ఏపిఓలు రేష్మా, గౌరీబాయి , ఉపాది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలి



**కొత్తపల్లె, జూలై 25, ప్రభాతవార్తః**
సమస్యలపరిష్కారానికి అధికారులు కృషిచేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. కొత్తపల్లె ఎంపీడిఓ కార్యాలయంలో ఈవోఆర్డి సుబ్బారావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పలు సమస్యలతో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంచేపట్టాక ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతీ క్షేత్రం కొలనుభారతి క్షేత్ర అభివృద్ధికి సిజిఎఫ్ నిధులు కోటి రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. అలాగే యూరియా కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాదారులు ప్రభుత్వం నుంచి వస్తున్న ఎరువులను పక్కదారి మల్లిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినప్రజల సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉమా రాణి, ఎస్ఐ జయశేకర్ జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్‌ఇంచార్జీ లింగస్వామి గౌడ్ సర్పంచ్‌లుచంద్రశేఖర్ యాదవ్, శోభలత, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతుంబళం సొసైటీ చైర్మన్ గా నరసప్ప ప్రమాణం..!

**: పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం**
**: రాష్ట్రంలో వైసిపి భూస్థాపితం టిడిపి ఇన్చార్జ రాఘవేంద్ర రెడ్డి**



**పెద్దకడబూరు జూలై 25 ప్రభాతవార్త**
పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఏ కార్యకర్త కూడా తమకు పోస్టులు రాలేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మరో 20 ఏళ్లు టిడిపిదే అధికారమని రాష్ట్రంలో వైసీపీ పార్టీ భూస్థాపితం అయిపోయిందని ఇక లేచే పరిస్థితి లేదని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలో చిన్నతుంబలం సొసైటీ చైర్మన్ గా గ్రామానికి చెందిన కందనాతి నరసప్ప ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు నూతన సొసైటీ చైర్మన్ నరసప్ప చేత సొసైటీ కార్యదర్శి నరసింహామూర్తి ప్రమాణం చేయించారు అలాగే మెంబర్స్ గా కల్లుకుంట సంజీవయ్య బసలదొడ్డి చంద్రశేఖర్ లు ప్రమాణం చేశారు అనంతరం శాలువా పూలమాలతో నూతన చైర్మన్ నర్సప్పను మెంబర్స్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఇన్చార్జ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేట్ పోస్టుల ద్వారా సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు చిన్న తుంబలం సొసైటీకి జిల్లాలోనే మంచి పేరు ఉందని ఈ సొసైటీని ఎంతో నమ్మకముతో యువకుడు నరసప్ప చేతిలో పెట్టామని సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు సొసైటీ కి వచ్చే రైతులకు సకాలంలో దీర్ఘకాలిక స్వల్పకలిక రుణాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లు అందించాలన్నారు ఏ ఒక్క రైతు కూడా బాధపడకూడదని సొసైటీకి నవ్వుతూ వస్తూ నవ్వుతూ రైతులు వెళ్లాలని అప్పుడే సొసైటీ పై రైతులకు నమ్మకం ఏర్పడుతుందన్నారు మంత్రాలయం నియోజకవర్గం లో అన్ని మండలాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని త్వరలోనే 500 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభిస్తామన్నారు అలాగే పాడైపోయిన రోడ్లు వేయడం జరుగుతుందని ఎమ్మిగనూరు ఆదోని రోడ్డు పనులు కూడా త్వరలో చేపడతామని తెలిపారు వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానన్నారు సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకముతో సొసైటీ చైర్మన్ ఎన్నిక చేసినందుకు రాఘవేందర్ రెడ్డి కి రుణపడి ఉంటానని ఇందుకు సహకరించిన ప్రతి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న సీనియర్ నాయకులు ఏసేపు కంపాడు మునెప్ప విజయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ మురళీకృష్ణ నాయుడు అడ్వకేట్ వీరేష్ ,హనుమయ్య బిజెపి నాయకులు విష్ణువర్ధన్ సిపిఎం నాయకులు తిక్కన్న హనుమంతు సొసైటీ కార్యదర్శి నరసింహామూర్తి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## పేదరికాన్ని నిర్మూలించడమే పీ4 విధానం లక్ష్యం

**– ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**
**– సహాయం చేసే పెద్ద మనసున్న వారు ముందుకు రావాలి**



**మంత్రాలయం, జూలై25, ప్రభాతవార్త;**
పేదరికాన్ని నిర్మూలించడమే పీ4 (ప్రభుత్వ-ప్రయివేట్- ప్రజల-భాగస్వామ్యం) విధానం లక్ష్యమని, సహాయం చేసే పెద్ద మనసున్న వారు ముందుకు రావాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్ననరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పీ4 విధాన కార్యచరణలో భాగంగా ఆర్థిక అంశలలో పీ4 విధానాన్ని ప్రవేశపెట్టిన నియోజకవర్గం అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడి లక్ష్యమన్ననరు. సమాజంలో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి ఉన్నత వర్గాల వారు ఉంటారని, అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేదలను ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబపరంగా, సామాజికపరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు, సంస్థలు ముందుకు వస్తే పీ4 విధానంలో భాగస్వాములను చేస్తామన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో 6-10 వేల బంగారు కుటుంబాలు ఎంపిక కానున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ నాటికి 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శకులను గుర్తిస్తామన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని రూపు మాపాలని సీఎం సూచించారన్నారు. అనంతరం సీఎం చంద్ర బాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జూమ్ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరవ రమాకాంత్‌రెడ్డి, నరవ శశిరేఖ, నాలుగు మండలాల ఎంపీడీఓలు, ఎమ్మార్వోలు, సచివా లయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## ఇబ్రహీం నాయక్ మృతికి బీసీ ఇందిరమ్మ సంతాపం

**బనగానపల్లె, జూలై 25, ప్రభాతవార్తః**



బనగానపల్లె పట్టణానికి చెందిన రాయల్ జిరాక్స్ చాంద్‌నాయక్ తండ్రి రిటైర్డు ఆర్టీసి డ్రైవర్ ఇబ్రహీం నాయక్ (72) తీవ్ర అనారోగ్య సమస్యలతో శుక్ర వారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈసమాచారం తెలుసుకున్న రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ వారి నివాసానికి వెళ్లి ఇబ్రహీం నాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. చాంద్ నాయక్, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి మనోధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఇబ్రహీంనాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని స్వర్గదతి ప్రాప్తించాలని ఆ అల్లాను ప్రార్థించారు. ఈమె వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలకు కేరాఫ్ చంద్రబాబు : మాజీ ఎమ్మెల్యే శిల్పా

**- రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం**
**- రెడ్‌బుక్ పాలనకు త్వరలోనే ప్రజలు సమాదనం ఇస్తారు**



**వెలుగోడు, జూలై25, ప్రభాతవార్త**
అంధ్రప్రదేశ్ అమాయక ప్రజలకు మాటలగారడితో అమలు పరచలేని మోసపూరిత హామీలకు కేరాఫ్ నారా చంద్రబాబు నాయుడు అని శ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బాబూ షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో శిల్పా చక్రపాణిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ పిల్లను ఇచ్చిన మామానే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడుకి ప్రజలకు మోసం చేయడం ఓ లెక్కనన్నారు. రాష్ట్రంలో చదువుచున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ఇస్తామని చెప్పి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమలు చేయక తల్లులకు మోసం చేశారన్నారు. అలాగే సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అని అధికారంలోకి వచి సంవత్సరం గడిచిన ఎంత మందికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చారని అయన ప్రశ్నించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 చొప్పున సంవత్సరానికి రూ.18వేలు అందిస్తామని చెప్పిన కూటమిప్రభుత్వం మహిళలకు మోసం చేశారన్నారు. అదే వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రెండు సంవత్సరాలు కరోనా ఉన్న ఇచ్చిన హామీలన్ని, సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోని మొదటిస్థానంలో నడిపించిన ముఖ్యమంత్రి వైఎస్సా జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. కరోనా సమయంలో అర్థిక ఇబ్బంది ఉన్న చంద్రబాబు లాగా ఖాజాన ఖాళీ అని చెప్పకుండా అన్ని పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో రేగడూగూడూరు గ్రామంలో రూ.8.85 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అంటూ ఎన్నిక సమయంలో ప్రజలకు మోసం చేసి అధికారంలో రాగానే చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైకాపా పార్టీ చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను చేసుకోవడానికి వైకాపా తయారు చేసి క్యూఅర్ కోడ్‌ను ప్రతి ఒక్కరు స్కాన్ చేసి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్,అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్లు వంగాలబ్రదర్స్ నాగేశ్వరరెడ్డి, వెంకట్రామిరెడ్డి, బోగోలు శివశంకర్‌నాయుడు, వైకాపా రాష్ట్ర మైనార్టీ జాయింట్ కార్యదర్శి నసురుల్లాఖాన్, కాసారపు రమ్మోహన్‌రెడ్డి, షంషీర్ అలి,నందిరెడ్డి రామిరెడ్డి, ఎంపీటీసీలు చాంద్‌బాషా,రమేష్, శంకర్ నాయక్, అబ్దుల్లాపురం ఫక్రు, తెలుగు రమణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**: జిల్లా వైద్యాధికారి ఆర్.వెంకటరమణ**
**: ఆత్మకూరు అర్బన్ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



**ఆత్మకూరు,జూలై25,ప్రభాతవార్త:** జిల్లాలో ప్రభుత్వ ప్రాథామిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోక తప్పదని నంద్యాల జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారి ఆర్.వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ హెల్త్ ప్రాథామిక వైద్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఓపి రికార్డులను పరిశీలన చేసి రోగులకు అందే సేవలు చికిత్సలు, మందులు, వైద్యుల పట్ల పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల వైద్యా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అప్రమతంగా ఉండి విష జ్వారాలను పసికట్టే విదంగా వైద్యసేవలు అందించాలని కొనియడారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు (ఐఈసి) మెటిరియల్ ప్రదర్శన అవగాహన కొరకు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తపల్లి మండల పరిధిలోని శివపురం చెంచు గూడెంలో చెంచు గిరిజనుల ఆరోగ్య జాగ్రత్తలపై సిబ్బందితో ఆకశ్మికంగా సమాచార చికిత్స రికార్డులను తనీఖీ చేయడం జరిగిందన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యాధికారులకు, సచివాలయ, ఆశా కార్యకర్తలకు ప్రజలకు, రోగులకు వైద్య సేవలు విస్తృతంగా అందించే విదంగా ముందుండాలన్నారు. ఫ్రైడే డ్రైడే పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమం ప్రతిష్టాంగా అమలు చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోకతప్పదన్నారు. ఎబిహెచ్‌ఏ ఐడి జరేషన్, పిఎంజెవై పథకాలు లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌సిడి – సిడి సర్వే కార్యక్రమాని తనీఖీ చేసి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని వివరించారు. వీరి వెంటా ఆత్మకూరు అర్బన్ ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

